




కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి ఎం హరినారాయణన్ పరిశీలించారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా గురువారం సాయంత్రం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పర్యవేక్షిస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో చేపడ ుతున్న కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ, కోవూరు రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.



కౌంటింగ్ భద్రమేనా..!

- ఏజెంట్లుగా నేరచరితులు
- టిడిపి, వైసిపి అలాంటి వారికే ప్రాధాన్యత
- ఎన్నికల సంఘం మౌన ముద్ర
- అధికారులు భారీ బందోబస్తు

2024

ఎన్నికలు ఎంతో ఉత్కంఠంగా సాగాయి. ఓటర్లు, ప్రజలు, అధికారుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంచి పోలింగ్ జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో సుమారు 80 శాతం నమోదైంది. ఉదయగిరి, కావలి, కందుకూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ఏకంగా 83 శాతం దాటింది. టిడిపి, వైసిపి విజయం తమదంటే తమదంటున్నాయి. పోటాపోటీగా ఎన్నికలు జరిగాయని, ఎవరు గెలిచినా తక్కువ ఓట్లతో విజయం సాధిస్తారని భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో జూన్ 4న జరిగే కౌంటింగ్‌పైనే అందరి చూపు ఉంది. రౌడీ షీటర్లు, గూండాలు, క్రిమినల్ కేసులున్నవారు గొడవలకు తెగబడే వ్యక్తులను ఏజెంట్లుగా పంపడానికి ఇరుపార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. వీరిని నియంత్రించడానికి ఎలాంటి చట్టమూ లేదు. ఎవరైనా ఏజెంట్లుగా వెళ్లడానికి అవకాశం ఉంది. కౌంటింగ్ కేంద్రంలో వీరు విధ్వంసానికి దిగితే పరిస్థితి ఏమిటి. కేసులు పెడతామని అధికారులు చెబుతున్నారు. నేర చరిత్ర ఉన్న వారికి ఇది మరో కేసు అవుతుంది. అందుకే కౌంటింగ్ భద్రమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. ఫలితాల కోసం జిల్లాంతటా ఉత్కంఠ నెలకొంది. విజయంపై టిడిపి, వైసిపి నువ్వా నేనా అంటుంది. అధికార వైసిపి జూన్ 9న జగన్ ప్రమాణ స్వీకారమని చెబుతోంది. టిడిపి తమదే విజయమంటుంది. కౌంటింగ్ సెంటర్‌కు బలమైన వ్యక్తులను పంపాలని వైసిపి నేతలు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా చూడాలని చెప్పినట్లు తెలిసింది. ఇటీవల పోలింగ్ సందర్భంగా రాష్ట్రంలో అనేక చోట్ల ఈవిఎంలు, ఈవి ప్యాడ్లను ధ్వంసం చేశారు. రేపు కౌంటింగ్ సెంటర్‌లో తమ అభ్యర్థి తక్కువ ఓట్లతో ఓడిపోతారని తెలిసి వెళ్లిన ఏజెంట్లు విధ్వంసానికి పాల్పడతారని అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతోంది. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించి 14 టేబుళు ఏర్పాటు చేశారు. 18 నుంచి 24 రౌండ్ల వరకు కౌంటింగ్ జరగనుంది. మొత్తం జిల్లా వ్యాపితంగా 15,48, 183 ఓట్లు పోలయ్యాయి. కావలిలో 23 రౌండ్లు, ఆత్మకూరు 20. కోవూరు 24, నెల్లూరు సిటి 18, నెల్లూరు రూరల్ 21, ఉదయగిరి 24, సర్వేపల్లి 21, కందుకూరు 20 రౌండ్లల్లో 14 టేబుళ్ల ఏర్పాటు చేస్తున్నారు. ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులకు విడివిడిగా లెక్కింపు జరుగుతుంది. అందుకు సంబందించి నియోజకవర్గాలకు ఒక్కో పార్టీకి ఒక్క ఏజెంటును ఇస్తారు. అందరి అభ్యర్థులకు ఏజెంట్లను కేటా యిస్తారు.



ప్రియదర్శిని కాలేజ్‌లో కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

కౌంటింగ్ భద్రమేనా..!

జూన్ 4న జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల ఓట్లు లెక్కింపునకు జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 13న పోలింగ్ జరిగిన అనంతరం కౌంటింగ్ సెంటర్ కనుపర్తిపాడులోకి ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీకు ఈవిఎంలు చేరుకున్నాయి. ఇక్కడే కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక పోలీసులు, అధికారులు, రాజకీయపార్టీల ప్రతినిధులు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్, ఎస్‌పి ఆరీఫ్ ప్రతి రోజూ సందర్శిస్తున్నారు. కౌంటింగ్ రోజు భారీ బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు, కేంద్ర బలగాలు, కౌంటింగ్ అధికారులు, ఏజెంట్లు, మీడియా అంతా సుమారు ఏడు వేల మందికి ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. అనుమతి లేని ఎవరినీ కేంద్రంలోని అనుమతించమని అధికారులు చెబుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా కౌంటింగ్ ఏజెంట్లగా టిడిపి, వైసిపి నుంచి నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పంపినట్లు తెలుస్తోంది. అక్కడ ఎలాంటి పరిస్థితికైనా సిద్ధం చేస్తున్నారు. ఇలంటి సమయంలో కౌంటింగ్ ఏజెంట్లగా మంచి ప్రవర్తన కలిగిన వ్యక్తులు ఉండాలని భావిస్తారు. ఇక్కడ ఏజెంట్లకు ఎలాంటి నియమ, నిబంధనలు కనిపించడం లేదు. ఎవరైనా వెళ్లవచ్చు, పోలీసుల విచారణ కూడా లేదు. అయా రాజకీయపార్టీలు తమకు ఎవరైనా దేనికైనా సిద్ధంగా ఉండే ఏజెంట్లు ఉంటారో వారినే పంపుతున్నారు. వారికే ఇప్పటికే శిక్షణ కూడా ఇచ్చారు. బయట ఎంత భద్రతా ఉన్నప్పటికే కౌంటింగ్ లోపల నియమాలు పాటించాల్సి ఉంటుంది. తక్కువ ఓట్లతో ఎవరు ఓటమి అంచున ఉన్నా ఏ పార్టీ వారైనా వివాదాలకు దిగుతారు. పోలింగ్ రోజు జరిగిన పరిస్థితి జరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఈ విఎంలు, ఈవి ప్యాడ్లు ధ్వంస చేస్తే పరిస్థితి ఏమిటనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే కొంత ఆందోళన కలిగిస్తున్నాయి...



కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

తప్పుచేస్తే చర్యలు తప్పవు..
ఎన్నికల అధికారులు

కౌంటింగ్ సెంటర్‌లో ఆర్మ్‌డ్, సిఆర్‌పిఎఫ్ బలగాలు మోహరిం చాయని, ప్రియదర్శిని కాలేజీ చుట్టుపక్కలా వారి చేతుల్లో ఉంది. 100 మీటర్ల వరకు ఎవరినీ అనుమతించడం లేదు. స్థానిక జెడ్‌పి హైస్కూల్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశామని ఎన్నికల అధికారి హరినారాయణన్, ఎస్‌పి ఆరీఫ్ తెలిపారు. ఏజెంట్లకు ఎలాంటి నియమ నిబంధనలు ఎన్నికల సంఘం ఇవ్వలేదన్నారు. ఎవరైనా తప్పుచేస్తే కఠినమైన చర్యలుంటాయని హెచ్చరించారు.పాస్ ఉన్నవారికి మాత్రమే లోనికి అనుమతిస్తారని, లోపల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 3,4,5 తేదీల్లో మద్యం బంద్ చేశామని, జిల్లాంతటా 144 సెక్షన్ అమలు చేస్తున్నా మన్నారు. విజయోత్స ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. బయట పరిస్థితులు ఎలా ఉన్నా కౌంటింగ్ ఏజెంట్లు ఎలాంటి పరిస్థితులు సృష్టిస్తారోనని అందోళన కనిపిస్తోంది. ఏం జరుగుతుందో చూడాలి.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

అక్రమ సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఓ దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని ఆధారంగా చేసుకోని ఆర్‌టిసి యాజమాన్యం అత్యుత్సాహం చూపిస్తూ ఉద్యోగి, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్యను అక్రమంగా సస్పెండ్ చేయడం దారుణమని, ఆ సస్పెండ్‌ను రద్దు చేయాలని ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ మాట్లాడుతూ అక్రమ సస్పెషన్ రద్దు చేయకపోతే ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు భావ స్వేచ్ఛను హరించే విధంగా ఉందన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ చేపట్టే ప్రతి కార్యక్రమంలో మేము ముందు ఉంటామని మద్దతు తెలిపారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి సూరిబాబు మాట్లాడుతూ సిహెచ్ సుందరయ్య అక్రమ సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా చేపట్టే ప్రతి కార్యక్రమంలో తాము భాగస్వాముల మౌతామన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు జి శంకరయ్య మాట్లాడుతూ సిహెచ్ సుందర య్యను మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ నిబంధనలోకి రానప్పటికీ సస్పెండ్ చేయడం సరికాదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ ,రూరల్ సిఐటియు కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం చేసే ప్రతి ఉద్యమంలో తాము ముందు నిలబడతామన్నారు. ఈ అక్రమ సస్పెషన్‌ను నిరసిస్తూ ఆర్‌టిసి రంగంలోని పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొని తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ఖాజావల్లి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రానికి నిరంతర విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి-నెల్లూరు

జూన్ 4 వ తేదీన ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి నిరంతర విద్యుత్ సఫరా చేసేందుకు ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నామని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. గురువారం ఆయన విద్యుత్తు భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారుఆయన మాట్లాడుతూ జూన్ 4 వ తేదీన కౌంటింగ్ సమయంలో విద్యుత సరఫరాలో అంతరాయం కలగకుండా నిరాటకంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులకు విధులు కేటాయించామన్నారు. ఆ వివరాలను ఆయన వెల్లడించారు. విద్యుత్ శాఖకు చెందిన 51 మంది ఉద్యోగులుకౌంటింగ్ విధులకు హాజరతున్నారన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఇ విజయన్

చంద్రబాబును కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని, హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కందుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎన్నికల సరళి, పెరిగిన పోలింగ్ శాతం, తదితర అంశాలను చంద్రబాబు నాయుడుకి నాగేశ్వరరావు వివరించారు. నేతలు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేశారని ఈసారి కందు కూరులో ఘన విజయం సాధించబోతున్నామని నాగేశ్వరరావు వివరిం చారు. బాగా పనిచేశారంటూ చంద్రబాబునాయుడు అభినందించారు.



చంద్రబాబుతో ఇంటూరి నాగేశ్వరరావు



విద్యార్థులకు వేసవి శిక్షణ

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గురువారం పాఠశాల విద్యార్థులతో నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్ర మొదలగు పుస్తకాలు చదివించడం జరిగిందని గ్రంథాలయం డి. కోటేశ్వరావు తెలిపారు. 42 మంది విద్యార్థులు శిక్షణ తరగతులకు హాజరయ్యారు. వారి కోరిక మేరకు విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.

శేషాద్రిశర్మకు నివాళి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సాహితీ ప్రముఖులు శేషాద్రి శర్మ 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం తోటపల్లి గూడూరులోని ఆయన స్వగహంలో వర్ధంతి వేడుకలు జరిగాయి. వక్తలు సాహితీ రంగానికి గుంటూరు శేషాంద్ర శర్మ చేసిన కషిని కొనియాడారు. చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్త పలమనేరు బాలాజీ, ప్రముఖ జ్యోతిష్యులు పాయసం సుబ్ర హ్మణ్య మ హర్షి, గ్రంథకర్త కవి ఈతకోట సుబ్బా రావు, పెరుగు రామకష్ణ, గుండాల నరేంద్రబాబు, కవి, సీనియ ర్ జర్నలిస్ట్ వల్లూరు మాధవరావు, టీ. వెంకటప్పయ్య, శేషేంద్ర శర్మ కుటుంబీకు లు గుంటూరు సుబ్రహ్మణ్యం, గుంటూరు శశిధర్ ఉన్నారు.



బంగారం పట్టివేత

ప్రజాశక్తి- వెంకటాచలం

మండలంలోని నెల్లూరు టోల్ ప్లాజా వద్ద గురువారం వెంకటాచలం సిఐ తన సిబ్బందితో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ఇద్దరు వ్యక్తులు చెన్నై నుంచి వస్తున్న వంశీ,రాజా దగ్గర నుండి కారులో ఉన్న 1.658 కేజీల ఎటువంటి బిల్లులు లేని బంగారం, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బిస్కెట్ రూపంలో ఉన్న ఆ బంగారాన్ని కమర్షియల్, జీఎస్టీ డిపార్ట్మెంట్ వారికి అప్పగించినట్లు తెలిపారు. ఆ ఇద్దరినిఅదుపులోకి తీసుకున్నారు.

న్యాయ పోరాటం చేస్తాం..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయంలో పని చేస్తున్న ఒక మహిళా ఉద్యోగిని అదే సచివాలయంలో విధులు నిర్వహించే అడ్మిన్ నమ్మించి మోసం చేశాడని యానాదుల సంక్షేమ సంఘం నాయకులను ఆ మహిళా ఉద్యోగిని ఆశ్రయించారని యానాది సంక్షేమ సంఘం ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చేవూరు దుర్గాప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మున్సి పాలిటీ పరిధిలోని ఎనిమిదవ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఒక మహిళను అదే సచివాలయంలో అడ్మిన్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఆమెతో దాదాపు రెండేళ్లపాటు ప్రేమ వ్యవహారం నడిపారని పెళ్లి చేసుకోమని అడిగితే మాట దాటేస్తూ పెళ్లిచేసుకునేది లేదని చెప్పడంతో ఆమె చేసేది లేక కందుకూరు పట్టణ పోలీస్టేషన్‌ను ఆశ్రయించారు. అయితే ఇద్దరు మేజర్లు కావడంతో ఇరు కుటుంబాల పెద్దలు మాట్లాడుకుంటామని అడ్మిన్ కుటుంబ సభ్యులు చెప్పి రోజులు గడుపుతున్నారన్నారు. పోలీస్ స్టేషన్ లోనే మహిళకు న్యాయం జరగకపోతే రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చిన దిశ చట్టాలు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఆమెకు న్యాయం జరగడం కోసం త్వరలోనే జిల్లా కలెక్టర్ ను యానాదుల సంక్షేమ సంఘం ద్వారా ఆశ్రయించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రకటన చేసిన వారిలో కొండేపి మాజీ ఏఎంసీ చైర్మన్ యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి రాపూరి ప్రభావతి ఉన్నారు.



మెగా వైద్య శిబిరం

తోటపల్లిగూడూరు :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాల సందర్భంగా ఆదాని కష్ణపట్నం పోర్టులో గురువారం మెగా వైద్య శిబిరం జరిగింది. అదాని మెడి కల్ సెంటర్‌లో అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వైద్య శిబిరంలో బిపి షుగర్, ఈసీజీ ఇతర ఉద్యోగు లు, స్టాక్ హెూల్డర్లు, గ్రామస్థులు పరీక్షలు చేయించుకొంటు న్నారు. ఆదాని కష్ణపట్నం పోర్ట్ సి ఇఒ జి.జె.రావు మాట్లాడుతూ వాతావరణంలో సంభవిస్తు న్న మార్పులు, ప్రస్తుత కాలానుగుణ మార్పుల కారణం గా ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంద న్నారు. గు ర్తించిన ఆరోగ్య సమస్యలకు, నివారణ చికి త్స తీసుకోవడానికి ఈ రకమైన ఆరోగ్య స్క్రీనింగ్ శిబి రాలు సహాయపడతాయని సీఈఓ జిజె రావు తెలిపా రు. జూన్ నెల 5 వ తేదీ వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని సిఇఒ తెలిపారు. పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిఎస్‌అర్ హెడ్ రాజేశ్ రంజన్, ఈహెచ్ ఎస్ హెడ్ జి. వే ణుగోపాల్ రెడ్డి, మధుసూదన్, రాంబాబు, శ్రీనివాస్, సీ హెచ్ శ్రీనివా సులు (డీజీఎం-హెచ్‌ఆర్), గంగాధరెడ్డి, శ్రీని వాస్, రాజేష్, డాక్టర్ సుదర్శన్ ఉన్నారు.

రీ వెరిఫికేషన్ మార్కులపై సంతృప్తి

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో శ్రీ నేతాజీ ఎంఎస్‌ఆర్ పైలెట్ హైస్కూల్ విద్యార్థిని వి మనస్వి చౌదరికి (హాల్ టికెట్ నెంబర్: 2418105726) ఫలితాలలో మొదట హిందీ పరీక్షలో 46 మార్కులు వచ్చాయి. మిగిలిన సబ్జెక్టుల్లో తెలుగు: 96, గణితం: 99, సైన్స్: 94 ,సాంఘిక శాస్త్రం: 96, మొత్తం మార్కులు 528 వచ్చినవి. మెరిట్ విద్యార్థిని కావడంతో పాఠశాల చైర్మన్ సూచన మేరకు హిందీ సబ్జెక్ట్‌లో ప్రీ వెరిఫికేషన్ కోసం దర ఖాస్తు చేశారు. హిందీ సబ్జెక్ట్ రీ వెరిఫికేషన్ ఫలితాలు గుఉవారం 2024 విడుదల య్యాయి. హిందీ సబ్జెక్ట్‌లో తొలుత 46 మార్కులు రీవెరిఫికేషన్ తర్వాత 96 మార్కులు వచ్చినట్లు (50 మార్కులు పెరిగినట్లు) పదవ తరగతి బోర్డు వారు ఫలితాలలో వెల్లడించారు. ఈ విధంగా 50 మార్కులు తగ్గించి నిర్లక్ష్యంగా మార్పులు వేసిన ఫలితాలను వెల్లడి చేయడం వర్మ విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదకు గురయ్యారని, వారికి నచ్చచెప్పి రీవెరిఫికేషన్ ద్వారా 96 మార్కులు రావడంతో చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పులు భవిష్యత్తులో మొత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోరారు.



మనస్వి చౌదరి

'సర్వేపల్లి' ఫలితంపై ఉత్కంఠ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఓట్ల లెక్కింపు గడువు సమీపిస్తున్న కొద్ది అటు, అభ్యర్థులు, ఇటు బెట్టిం గ్ రాయుళ్లలో టెన్షన్ పెరిగిపోతోంది. జూన్ 4న ఎన్నికలకు సంబంధించి కౌం టింగ్ ప్రక్రియ చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ నే పథ్యంలో సర్వేప ల్లి నియోజకవర్గంలో టెన్షన్ కనిపిస్తోంది.ఎందుకంటే రాజకీయ దిగ్గజాలు, బద్ద విరోధులు మంత్రి కాకాణి గోవర్ధన్ రె డ్డి, మాజీ మంత్రి సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిల మధ్య పోటాపోటీగా పోరు జరిగింది కాబట్టి. సహజంగా ఓటింగ్ శాతం పెరిగితే ప్రతిపక్ష పార్టీకి గెలిచే అవకాశాలు ఉంటాయాన్న అంచనా వేయ డం 60-70 శాతం అలానే ఫలితాలు వచ్చిన సందర్భా లు కూడా లేకపోలేదు. అయితే ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగింది కాబట్టి అధికారం తమదేనని టిడిపి (కూ ట మి) అభ్యర్థి ఆశాభావం వ్యక్తం చేస్తుండగా, మహి ళా ఓట్ బ్యాంక్ తమ పార్టీకే అనుకూలమన్న ధీమా లో వైసిపి అభ్యర్థి ఉన్నారు. ఈ విచిత్ర పరిస్థితులలో ఈ ఎన్నికల్లో విజయం వైసీపిని వరిస్తుందా ? లేదా టీడీ పీని వరిస్తుందా ? అనేది సంఘద్గిగ్ధంగా మారింది. ఈ ఉత్కంఠ కు తెర పడాలంటే 4వ తేదీ వరకూ ఆగాల్సిందే

2న నగదు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రతి ఏడాదిలానే ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలల్లో ప్రతిభను కనపరిచిన కార్పోరేషన్, మున్సిపల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కఠారి తిరుపాలు స్మారక ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తున్నట్లు డాక్టరు మాదాల వెంకటేశ్వరరావు, డాక్టరు సుజాతమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2వ తేదిన నగరంలోని ఐఎంఎ హాల్‌లో ఈ సంవత్సరం పది పరీక్షలల్లో 550 మార్కుల పైబడి సాధించిన విద్యార్దులకు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తు న్నామన్నారు. 550 మార్కులకు పైబడి సాధించిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ వద్ద జరిగే కార్యక్ర మానికి ఉదయం 9 గంటలకు చేరుకోవాలన్నారు. ముఖ్య అతిథులుగా మేయర్ స్రవంతి జయవర్ధన్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు.



గుడ్లూరులో జెండా ఆవిష్కరిసున్న నాయకులు

సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గుడ్లూరు : సిఐటియు 54 ఆవిర్భావ దినోత్సవం గుడ్లూరులో సిఐటియు అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం జరిగింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కార్మికుల హక్కులను కాలరాసేందుకు నాలుగు లేబర్ కోడ్ట్ బిల్లులను రద్దు చేసేందుకు కుట్ర పన్నిందని జి వెంకటేశ్వర్లు విమర్శించారు. బిజెపిని గద్దెదించితేనే కార్మికులకు, కర్షకులకి రక్షణ ఉంటుందన్నారు. తొలిత సిఐ టి యు జెండా తాపీ వర్కర్స్ యూనియన్ మేస్త్రి వల్లెపు కొండయ్య ఎగరవేశారు. సీనియర్ సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య ,దామా కష్ణయ్య ,ఎస్ కే ఖాదర్ బాషా, జి మల్లికార్జున, స్టాలిన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జి కష్ణ ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు ఓంకారం, మానికల ఆంజనేయులు, చిట్టి బాబు ,దాసరి ఏడుకొండలు, బత్తుల శీను ,ఎస్కే సుభాని, మున్న కోటేశ్వరరావు, డేవిడ్, మండల మహిళా సంఘం అధ్యక్షులు సుంకర విజయలక్ష్మి పాల్గొన్నారు.



మామిడి కాయలు పంపిణీ చేస్తున్న కంచర్ల రామయ్య

మామిడి పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ కుటుంబ సహజత్వాన్ని మరోసారి చాటుకుంది. కాలేజీకి ఓగూరు వద్ద ఉన్న మామిడి తోట నుంచి గురువారం పండ్లు తెప్పించి సిబ్బందికి పంపిణీ చేసినట్లు కరెస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కౌలుదారులు యాజమాన్యానికి ఇచ్చిన వాటా పండ్లలో సిబ్బందికి ఇచ్చి కుటుంబ బాధ్యతను నెరవేర్చుకుందన్నారు. సంక్రాంతికి దుస్తులు పంపిణీ, అందరికీ ఆరోగ్య బీమా కల్పన, పోస్టల్ సుకన్య పథకం ప్రీమియం చెల్లింపు ఇలా ఎన్నో సౌకర్యాలను యాజమాన్యం సిబ్బందికి కల్పిస్తుంది. తమ కుటుంబ సభ్యులుగా యాజమాన్యం భావిస్తూ ఇటువంటి కార్యక్రమాలను దీర్ఘకాలంగా అమలు చేస్తున్నట్లు రామయ్య వివరించారు. భవిష్యత్తులో సైతం కాలేజీకి లభించే వాటిలో సిబ్బందికి ఇలాగే పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఇస్కపాలెంలో తాగునీటి ఇక్కట్లు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలం ఇస్కపాలెం గ్రామంలో గత నెల రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పరిపాలన అధికారుల చేతుల్లోకి వెళ్లినప్పటి నుంచి గ్రామంలో ఈ దుస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భానుడు తన ప్రకోపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఈ నే పథ్యంలో తాగునీరు బంద్ కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలో వెయ్యికి పైగా కుటుంబాలు ఉన్నారు. కుటుంబాలకు తాగునీటి వసతి కల్పించేందుకు సుమారు అర కిలోమీటర్ల దూరంలో వున్న కోదండరామపురం ప్రాంతం నుంచి డైర రెక్ట్ పంపింగ్ సిస్టం ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించింది. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించడంతో ప్ర జాప్రతినిధుల నుంచి అధికారుల చేతుల్లోకి పాలన వెళ్లింది. అప్పటి నుంచి అంటే దాదాపుగా నెల రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. తాగునీటి ఎద్దడి సమస్య గురించి సంబంధిత శాఖ అధికారుల ద ష్టికి తీసుకెళ్లిన ప్పటికి ఎటువంటి ప్రయోజనం లే కుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు.. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన చర్య లు తీసుకొని తాగునీటి ఎద్దడి సమస్యను పరిష్కరిం చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

నిబంధనలు పాటించాలి..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

విద్యాసంస్థల సంబంధిత బస్సుల వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రాల కాల పరిమితి మే 15వ తేదీతో ముగిసింది. పాఠశాలలు, కళాశాలలు తెరిచే సమయానికి అన్ని బస్సులు వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందని ఉప రవాణా కమిషనర్ ఇన్‌ఛార్జ్ సుధాకర్ రెడ్డి తెలిపారు.మోటారువాహనాల చట్టం 1989 అనుసరించి ఆంధ్రప్రదేశ్ మోటార్ వాహనాల రూల్స్ 185(జి) ప్రకారం నియమ నిబంధనలు పాటించాలన్నారు. ప్రాంతీయ రవాణా కేంద్రంలో గురువారం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఇన్‌ఛార్జి మురళీమోహన్, మోటార్ వాహనాల తనిఖీ అధికారులు బాలమురళీకృష్ణ,షేక్ బాబు క్షుణ్ణంగా స్కూల్ బస్సుల సాంకేతికతను వారు పాటించిన నియమ నిబంధనలను పరిశీలించారు. ఇప్పటివరకు జిల్లాలో దాదాపుగా 300 వాహనాల వరకు ఫిట్‌నెస్ ఇవ్వడం జరిగిందనీ, సాంకేతికతకు లోబడని 70 వాహనాల్ని లోపాలను గుర్తించి తిరస్కరించామన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

ప్రజాశక్తి-కావలి రూరల్

గత 35 ఏళ్లుగా విద్యార్థులతో తనకున్న అనుబంధమే తనను ముందుకు నడిపించిందని కావలి రూరల్ మండలం చలంచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పైడి అంకులు పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టి గత 35 ఏళ్లలో తన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేసినట్లు తెలిపారు. విద్యార్థులతో తనకున్న అనుబంధాన్ని మాటల్లో చెప్పలేనని చెప్పారు. మొట్టమొదటిగా తాను ఉదయగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులలో చేరినట్లు తెలిపారు. అనంతరం కలిగిరి, జలదంకి, కొండాపురం, కావలి తదితర మండలాల్లో పనిచేసిన ప్రతి ప్రాంతంలో విద్యార్థుల భావాలకు అనుగుణంగా బోధన చేస్తూ విద్యార్థులలో ఉపాధ్యాయుల పట్ల బాధ్యతను ఇనుమడింప చేశామన్నారు. అదే అనుబంధంతో తాను బయట ఎక్కడ వారికి కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ తనకు వారు వెల్లడిస్తున్న అనుభవాలు ఎంతో సంతోషంగా అనిపిస్తున్నట్లు చెప్పారు. ఇన్ని సంవత్సరాల ఈ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థుల ప్రేమాభిమానాలే తనను ముందుకు నడిపించాయని అభిప్రాయపడ్డారు.



ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రతిపక్ష పార్టీలు వ్యవస్థలన్నిటిని వాడుకొని ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలు జగన్ వైపే ఉన్నారని, జగన్ సునామీలో ప్రతిపక్షాలు అన్నీ గల్లంతవుతాయని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు పేర్కొన్నారు. గురువారం వైసిపి తొలిసారి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగిన ఎన్నికల్లో మహిళలు అత్యధిక శాతం ఓటింగ్ లో పాల్గొని జగనన్నకు తోడుగా అండగా నిలిచారన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి రాష్ట్ర ప్రజలందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందన్నారు. జూన్ 4వ తేదీన వెలువడే ఎన్నికల ఫలితాలను చూసి ప్రతిపక్ష నాయకులు తట్టా బుట్టా సర్దుకుంటారని ఎద్దేవా చేశారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఇంటి వద్దకే వాటి లబ్ధిని చేకూర్చేలా చేస్తారన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి 15 వేల పైగా మెజారిటీతో ఎమ్మెల్యేగా, నెల్లూరు ఎంపిగా వేణుబాక విజయసాయిరెడ్డి లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 140 పైచిలుకు ఎమ్మెల్యే సీట్లను సాధించి మరోసారి అధికారం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య వైద్యం సంక్షేమంకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని, ప్రతి ఒక్కరూ జగనన్నను సొంత మనిషిలా ఆదరిస్తారన్నారు.కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు, మాజీ సర్పంచ్ లు పానెం చంద్రమౌళి, మద్దినేని శ్రీనివాసులు, వైసిపి రైతు విభాగ నాయకుడు పెద్ద అల్లూరు రెడ్డి, గండిపాలెం మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు శేఖర్, ట్రేడ్ యూనియన్ నాయకుడు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు
తల్లిదండ్రులకు మూడేళ్లు జైలు..
రూ.25వేలుజరిమానా..

ప్రజాశక్తి-కోవూరు

తల్లిదండ్రులూ జాగ్రత్త. మైనర్లకు వాహనాలిచ్చారో జైలుకెళ్లక తప్పదు. జరిమానా కూడా చెల్లించాల్సిఉంటుంది. రహదారి, ట్రాఫిక్ నియమ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సవరించిన కొత్త చట్టం జూన్ ఒకటో తేదినుంచి అమల్లోకి రానుందని సిఐ హైమారావు పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరీ బాధ్యతని, జిల్లాలో ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలన్నారు.లేకుంటే భారీ జరిమానాను ఎదుర్కోవాల్సి వస్తుందని, హెచ్చరించారు. ప్రాణం చాలా విలువైందని, కొద్దిపాటి నిర్లక్ష్యం వహించినా కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగుల్చు తుందన్నారు. పోలీసులు కోసం కాకుండా, మీకోసం మీ ప్రాణాలను కాపాడుకోవడం కోసం హెల్మెట్లు, సీటు బెల్ట్ వేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ లైసెన్స్ తీసుకున్నాకే వాహనాలను నడపాలన్నారు. మైనర్లకు వాహనాలను ఇచ్చిన తల్లిదండ్రులకు లేదా, సంరక్షకులకు, రూ 25 వేల జరిమానాతో పాటు మూడేళ్ల జైలుశిక్ష విధిస్తామన్నారు. తాగి వాహనాలు నపితే రూ.10 వేల జరిమానా విధించడంతోపాటు ఆరు నెలల జైలు శిక్షను విధిస్తామని వివరించారు. రోడ్లపై కార్లలో సురక్షితంగా ప్రయాణించాలంటే సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్డు సంకేతాలను పాటించాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు.


మాట్లాడుతున్న సిఐ


పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులు

ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరిఈనెల 24 నుంచి ప్రారంభమై 30వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ మారెళ్ల వాసు బాబు, రమణ పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులు 114 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా నలుగురు గైహాజరయ్యారన్నారు. రెండో సంవత్సరంలో 7 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఒకరు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని వారు తెలిపారు. అందుకు సహరించిన పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధి పనులు ప్రారంభించాలి

వ్య.కా.స.డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని వ్య.కా.స. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, మంగళ పుల్లయ్యలు డిమాండ్ చేశారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్‌లో గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ సీజను పూర్తయిపోయి నెలలు గడుస్తుందన్నారు. పనుల్లేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ కార్మికులకు వెంటనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక మండలాల్లో ఉపాధి హామీ పనులు ఎన్నికల సాగుతో ప్రారంభించలేదన్నారు. ఓ వైపున వర్షాభావంతో పంటలు కూడా సక్రమంగా పండక పోవడంతో కూలీలు వలసలు పోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వెంటనే అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించి కూలీలను ఆదుకోవాలన్నారు. రెండు వందల రోజులు పని కల్పించాలని, 600 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం 300 రూపాయలు కూలి ఇవ్వాలని చెబుతున్నా పని జరుగుతున్న ప్రాంతాల్లో ఇప్పటికీ రూ.250, రూ.270 ఇచ్చే పరిస్థితి ఉందన్నారు. ఉపాధి పని ప్రదేశంలో కల్పించాల్సిన వసతులు ఏమి కల్పించడం లేదన్నారు. తీవ్రమైనటువంటి ఎండలు కాస్తున్నా తాగడానికి నీళ్ల వసతి ఏర్పాటు చేయడం లేదని, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు లాంటివి కూలీలకు ఇవ్వడం లేదన్నారు. పని జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు వసతులు కల్పించి పనులు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, పోతుకుంట దేవ కుమారి, జిల్లా కమిటీ సభ్యులు బట్ట పెద్ద బ్బయ్య, ఎం.రాధా కృష్ణమూర్తి, నక్క రాధయ్య, మోడే గుంట రామచంద్రయ్య, జి.విజయ్ కుమార్, జి.మల్లికార్జున, ఎం.ఆంథోనీ, బెల్లంకొండ నాగమ్మ, హజరత్ అమ్మ, పాదర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య

తూతు మంత్రంగా సర్వసభ్య సమావేశం

45 నిమిషాల్లోనే కార్యక్రమాన్ని ముగించిన వైనం.

ప్రజాశక్తి-కావలి రూరల్

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారంగా 3 నెలలకు ఒక సారి జరిగే సర్వసభ్య సాధారణ సమావేశం ఉంది. అయితే అధికారులు ఎన్నికల నియమావళి పేరుతో ప్రజా సమస్యల ప్రస్తావనే లేకుండా కార్యక్రమాన్ని ముగించడం పలు విమర్శలకు దారితీసింది. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆలూరి కొండమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైన సర్వసభ్య సమావేశం 11:45 నిమిషాలకు ముగిసింది. దీంతో మండల సర్వేసభ్య సమావేశానికి వచ్చిన కొంతమంది ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించకుండానే కుర్చీలో నుంచి లేచి వెళ్లిపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఎన్నికల నియమావళి పేరుతో సమావేశాన్ని ముగిస్తున్నట్లు చెప్పిన అధికారులు సమావేశంలో ప్రజా సమస్యలను ప్రస్తావించకపోవడం ఏమిటని పలువురు మాట్లాడుకోవడం వినిపించింది. గ్రామాల్లో సమస్యలు ఏమీ చర్చించకుండానే సర్వసభ్య సమావేశాన్ని ముగించడంపై సర్వత్రా విమర్శలు వెలివెత్తుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను చర్చించి అక్కడే ఉన్న అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన ముఖ్యమైన సమావేశం ప్రజా సమస్యలపై చర్చ లేకుండానే ముగించడం సరికాదని, 3 నెలలకు ఒకసారి జరిగే సమావేశంలోనైనా ప్రజా సమస్యలు పరిష్కార మయ్యేలా సమావేశాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎవి మోహన్ రావు, ఎంపీడీఓ కార్యాలయ పరిపాలన అధికారి శ్రీధర్, జెడ్‌పిటిసి సభ్యులు జంపని రాఘవులు, హౌసింగ్ ఏఈ నరేంద్ర రెడ్డి , పంచాయతీరాజ్ ఏఈ నాగ శంకర్ సింగ్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ కృష్ణ చైతన్య, వ్యవసాయ శాఖ ఏఓ ఏ లలిత, మత్స్యశాఖ అధికారి లక్ష్మీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరా సమయం మార్చాలి

వడదెబ్బ నుంచి రైతులను ఆదుకోవాలి.

ప్రజాశక్తి-బిట్రగుంట

.బోగోలు మండలంలోని వ్యవసాయ రైతులకు ప్రభుత్వం ప్రస్తుతం అందచేస్తున్న 7 గంటల విద్యుత్ సమయాన్ని మార్చి రైతులను వేసవి వడదెబ్బల నుంచి కాపాడాలని నాగులవరం పీ.ఏ.సీ.ఎస్ మాజీ అధ్యక్షుడు ఎర్రం వెంకటేశ్వర్లురెడ్డి గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.30, మరోవారం 9.30 నుంచి 4.30 గంటల వరకు అందచేయడం వలన రైతులు, రైతు కూలీలు ఎండ దెబ్బకు అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన చెందారు.

రైతులు, కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ సరఫరా సమయాన్ని ప్రతి రోజూ ఉదయం5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందచేసి రైతులను వడదెబ్బ తగలకుండా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నారపరెడ్డి శేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఏగూరు ప్రశాంత్, పందిటి వెంకటేశ్వర్లు, తిరుపాల్ రెడ్డి, కేశవరెడ్డి వెంకటేశ్వర్లు, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



50 శాతం సబ్సిడీతో విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలం లోని రైతులకు 50 శాతం స బ్సిడీతో విత్తనాలు పంపిణీచేయబడునని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పచ్చి రొట్ట విత్తనాలైన జీలుగలు, మినుములు, పిల్లి పెసర తదితర విత్తనాలు రైతు భరోసా కేంద్రాలలో 50 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తామన్నారు. కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జెరాక్స్ మండల కేంద్రంలోని రైతు భరోసాకేంద్రాలలో సంప్రదించాలని ఆయన కోరారు. పచ్చిరొట్ట విత్తనాలు భూమిలో చల్లి పూతదశలో భూమిలో కలయిదున్నటం వలన భూమికి సేంద్రియ ఎరువు శాతం పెరిగినేల సారవంతంగా మంచి దిగుబడులు పొంద వచ్చునని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



శేష వాహనంపై కామాక్షితాయి

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన కొలువై ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మవారులు శేష వాహనంపై ఊరేగారు.స్వామి అమ్మవార్లకు అభిషేక అనంతరం ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలని మేళతాళాలతో గ్రామోత్సవం జరిపించారు. గణపతి పూజ పుణ్యాహవాచనం దేవి సప్తశతి పారాయణలో నిర్వహించారు. శ్రీ చక్ర నవావరణ పూలంగి సేవలో అమ్మవారికి జరిపించారు. స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని జరిపించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన జరిపించారు. రాత్రికి స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి శేష వాహనంపై కొలువు తీర్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్త సందోహం అన్నడుమ గ్రామ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరికృష్ణ పర్యవేక్షించారు.

నేడు పురుష మగ వాహన ఉత్సవం

శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి శుక్రవారం పురుష మృగ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరికృష్ణ పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవాన్ల దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని పిలుపునిచ్చారు.

జూన్1న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సీతారామపురం

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జూన్ 1వ తేదీన రేపు మండల పరిషత్ అధ్యక్షురాలి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించను న్నామని ఎంపీడీఓ అబ్దుల్ కలామ్ ఆజాద్ తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ,సర్పంచులు, అధికారులు తప్పక హాజరు కావా లని కోరారు. ఈ సమావేశంలో తాగునీటి సరఫరా, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్, గృహనిర్మాణశాఖ, పలు ఇతర సమస్యల పై సమీక్షను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..

భానుడి భగ భగలు..

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలో భానుడి భగభగలు రోజురోజుకు పెరిగిపోతూ మరింత తీవ్ర రూపం దాలుస్తున్నాయి వ్యవసాయదారులు కార్మికులు ఎర్రటి ఎండలు42 నుంచి 45 డిగ్రీలకు పైగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధార ణం కంటే అధికంగా ఇవి రికార్డ్ అవుతు ఒడడంతో మండలంలో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి రైతులను కార్మికులను జనాన్ని బెంబేలెత్తి_స్తున్నాయి. ఎండ ఉష్ణోగ్రత దెబ్బకు ఎనర్జీ ఎస్సీ సిబ్బంది కి పోరస్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు సప్లై చేస్తూ పనులు చేయించుకుం టున్నారు. ఉష్ణోగ్రతలు ఇదే విధంగా కొనసాగితే రైతులు వ్యవసాయ పనులకు కార్మికులు దొరకడం చాలా కష్టంగా మారింది. అధికారులు కార్మికులకు ఎండ నుండి కాపాడుకునేందుకు తగు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు.

అల్లూరులో కార్డన్‌సెర్చ్

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రమైన అల్లూరులో కావలి రూరల్ సిఐ ఆదేశాల మేరకు అల్లూరు ఎస్ఐ గాంధీ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎస్ఐ పి శ్రీనివాసులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గురు వారం కార్డన్ సెర్చ్ నిర్వహించామని, అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి రూరల్ సిబ్బం దితో సాయంత్రం 5నుంచి 6.30 నిమిషాల వరకు పోలీసులు ఇంటింటిని తనిఖీచేసి రికార్డులు లేని 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు ,కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.



పెన్నలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి-కోవూరు

జొన్నవాడ పెన్నా నదిలో గుర్తుతెలియని మృతదేహాన్ని బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు గురు వారం గుర్తించారు. ఎస్ఐ జాకీర్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. జొన్నవాడ పెన్నా నదిలో స్థానికులు మృత దేహాన్ని గుర్తిం చారు. వెంటనే పోలీసులకు సమాచారం అంద జేశారు. మతుడు చనిపోయి మూడు రోజులు కావస్తుంది. చనిపోయిన వ్యక్తి 35 సంవత్సరాలు పైబడి ఉండవచ్చు అని గుర్తించారు. అను మానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


సన్మానిస్తున్న దృశ్యం

కాపులకు అభినందనలు

ప్రజాశక్తి-కావలిరూరల్

కావలి రూరల్ మండలం, తుమ్మలపెంట గ్రామంలో నూతనంగా నియమితులైన మత్స్యకార కాపులకు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. గురువారం తుమ్మలపెంటలో జరిగిన కార్యక్రమంలో పెద్ద కాపు ఆవుల వెంకటేశ్వర్లు, రెండవ కాపు వెంకటేశ్వర్లు, మూడవ కాపు వాయిల వెంకటేశ్వర్లును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం, మత్స్యకారుల సంక్షేమం కోసం, గ్రామ అభివృద్ధి కోసం గ్రామ కాపులు విశేషంగా కృషి చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, కావలి రూరల్ మండలం ఎన్నికల పరిశీలకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకష్ణ, సోమయ్యగారి రమణ, బొట్లగుంట శ్రీహరి నాయుడు, చెంచంగారి శ్రీను, శీను బాబు, తదితరులు పాల్గొన్నారు.

శీతల పానీయాలపై నిఘా కరువు...

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

వేసవికాలం వచ్చిందంటే చాలు శీతల పానీయాలు తయారు చేసి విక్రయించేవారు. అధికంగా ఉంటారు వేసవికాలం నుంచి కాస్త సేద తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ శీతల పానీయాలను సేవిస్తూ ఉంటారు. దీనిని ఆసరా చేసుకుంటున్నా కొందరు వ్యాపారులు కాలం చెల్లిని వాటిని విక్రయించి. సొమ్ము చేసుకుంటున్నారు. కాలం చెల్లిన శీతల పాలయాలను సేవిస్తున్నవారు అనారోగ్యం పాలవుతున్నట్లు తెలిసింది. శీతల పానీయాలు విక్రయించే దుకాణాల్లో తనిఖీలు చేపట్టాల్సిన. ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారులు వాటిపై కన్నెత్తి కూడా చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దుకాణాల్లో తనిఖీలు లేకపోవ డంతో శీతల పానీయాలు విక్రయించేవారు ఆత్మకూరు పట్టణంలోని రోజురోజుకు పుట్టగొడు గుల్లా పుట్టుకొస్తున్నాయి. కూల్ డ్రింక్స్ దుకాణాలలో పాటు బండ్లపై విక్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలపై నాసిరకం ఐస్‌క్రీములు విక్రయించి చిన్నారుల ఆరోగ్యలతో ఆటలాడుకుంటున్నారు.ఏదేమైనా కాలం చెల్లిన శీతల పానీయాలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ముగిసిన ఇంటర్ ప్రధాన పరీక్షలు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ఇంటర్మీడియట్ పబ్లిక్అడ్వాన్స్ సప్లిమెంటరీ మొదటి, ద్వితీయ సంవత్సరం ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా గురువారంతో ముగిశాయి. మొదటి సంవత్సరం కెమిస్ట్, కామర్స్ , పరీక్షలు ఉదయం జరగగా జనరల్ విద్యార్థులు 8421 మందికి గాను 7861 మంది విద్యార్థులు హాజరయ్యారు. 560 మంది హాజరు కాలేదు. ఒకేషనల్ విద్యార్థులు 250 మందికి గాను 184 మంది విద్యార్థులు హాజయ్యారు. 66 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం రెండవ సంవత్సరం కెమిస్ట్రీ- సెకండ్‌కామర్స్- పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు జనరల్ విద్యార్థులు 1264 మందికి గాను 1174 మంది హాజరయ్యారు. 90 మంది హాజరు కాలేదు. ఒకేషనల్ విద్యార్థులు 88 మందికి గాను 74 మంది విద్యార్థులు హాజరయ్యారు. 14 మంది విద్యార్థులు హాజరు కాలేదు. ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ కేంద్రాలను ఆర్ఐఓ ఏ శ్రీనివాసులు, డివిఈఓ, డిఇసి స్క్వాడ్ సిబ్బంది తనిఖీ చేశారు.



శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అన్ని పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన పౌష్టికాహారం అందించడం తదితర అంశాలను మండల రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్ వివరించారు.ఈ సంద ర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అన్ని పోషకాలు అందేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘ నాయకులు రత్తయ్య, మండలంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు, సిఎంఆర్‌టిలు కస్తూరయ్య, తిరుపతయ్య, పట్టాభి, శ్రీనివాసులు, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీ శనివారం ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నయ్ వేదికగా గల ఫస్ట్ సోర్స్ కంపెనీ ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తుందని తెలిపారు. జాబ్ రోల్ కస్టమర్ సోర్స్ అసోసియేట్‌గా ఉంటుందని, ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.3 లక్షలుగా ఉంటుందని తెలిపారు. జూన్ 3వ తేదీ సోమవారం బెంగుళూరు వేదికగా గల రైనెక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాంపస్ ప్లేస్ మెంటిన్స్ నిర్వహిస్తున్నారని, ఇన్సైడ్ సేల్స్ స్ట్రాటెజిస్ట్‌గా జాబ్ రోల్ ఉంటుందని తెలిపారు. గ్రూప్ డిస్కషన్, పర్సనల్ రౌండ్ పూర్తి చేసుకొని ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.5.2 లక్షలు ఉంటుందని తెలిపారు. ఏ కాలేజీలోనైనా సరే డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణులైన వారు తమ బయో డేటాతో ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7893679141, 9000660259, 7995042958 నంబర్లలో సంప్రదించవచ్చని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



రెండు విధాలా పింఛన్ పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

గత నెల లాగే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జూన్ ఒకటి నుంచి 5వ తేదీ వరకు డీబీటీ ద్వారా వివిధ రకాల ద్వారా ఫించన్ నగదు జమ చేస్తామని చెప్పారు. మండల పరిధిలోని 12 సచివాలయాల ద్వారా రూ.42.33 లక్షల నగదును పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి ఈ పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టి లబ్ధిదారులకు నగదను అందజేయాలన్నారు. అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-విడవలూరు

ఎన్నికల నిభందనలు ఉల్లంఘిస్తే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని విడవలూరు తహశీల్దార్, ఎస్ఐ రాజా చెప్పారు గురువారం కొందరితో సమావేశమై వారు మాట్లాడుతూ జూన్ 6 వరకు ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నాయన్నారు. అప్పటి వరకు ఏ ప్రభుత్వ ఉద్యోగి రాజకీయ నాయకులను కలవడం వారి కార్యక్రమం లో పాల్గొనడం నిబందనలు ఉల్లంఘనకు వస్తాయన్నారు. అలాంటి వాటిలో పాల్గొన్నట్లు ఆదారాలతో కూడిన ఫిర్యాదు చేస్తే ఖచ్చితం గా వారి పై విచారణ చేసి తగు చర్యలకు సిఫార్సు చేయటం జరుగుతుందని తెలిపారు.